విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 09 జనవరి 2025 8 పేజీలు

ఫీజులు చెల్లించండి

- ఆగిన ఫీజు రియంబర్స్‌మెంట్
- విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
- యాజమాన్యాల ఒత్తిడితో అవస్థలు
- తక్షణం చెల్లించాలని కోరుతున్న తల్లిదండ్రులు

రాష్ట్రంలో ఉన్నత విద్య ప్రధానంగా సాంకేతిక విద్యను అభ్యసించాలనుకున్న విద్యార్థులు డబ్బు లేని కారణంగా విద్యకు దూరం కావడాన్ని గమనించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడింది. తదుపరి వచ్చిన ప్రభుత్వాలు కూడా కొంచెం అటూ ఇటుగా ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 7 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఫీజు రియంబర్స్‌మెంట్ చేయకపోవడంతో ఇటు విద్యార్థులకు.. అటు కళాశాల యాజమాన్యాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్థికంగా ఎంతో గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నామని యాజమాన్యాలు చెబుతుండగా ఫీజులు చెల్లించమని తమను ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

విశాలాంధ్ర-చాట్రాయి: ఒకప్పుడు ఇంజనీరింగ్ చదవాలంటే పేద విద్యార్థులకు ఎండమావే. 2000 సంవత్సరం నుంచి వచ్చిన సాఫ్ట్‌వేర్ బూమ్‌తో ఇంజనీరింగ్ విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఏర్పడింది. దీంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతులు ఇచ్చేశారు. ఆయా కళాశాలల్లో అధిక ఫీజులు ఉండడంతో చదువుకోవాలని కోరిక ఉన్నప్పటికీ ఫీజులు కట్టలేక ఎంతోమంది అర్హత కలిగిన విద్యార్థులు ఇతర కోర్సులలో చేరారు. కళాశాలలు అధికంగా ఉండడంతో సీట్లు మిగిలిపోయి యాజమాన్యాలు కూడా ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనేవి. 2004లో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విద్యార్థుల అవస్థలు, యాజమాన్యాల ఇబ్బందులు రెండు గమనించి ఫీజు రియంబర్స్ మెంట్ పథకానికి అంకురార్పణ చేశారు. ఈ పథకం కారణంగా ఎంతోమంది అట్టడుగు,పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాలలలో చేరి ఉన్నత విద్యను అభ్యసించి పైకి ఎదిగారు. తద్వారా గ్రామీణ ఆర్థిక పరిస్థితులలో ఎంతో మార్పు వచ్చింది. కళాశాలలు కూడా పూర్తి స్థాయిలో నిండుతుండడంతో ఆర్థికంగా వెసులుబాటు లభించింది. 2009లో మరలా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ఈ పథకం ఒక కారణం అయ్యిందన డంలో సందేహం లేదు.

2009 నుంచి ఒడిదుడుకులు

వైయస్ మరణానంతరం కొనసాగిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించింది. ఒక ఇంజనీరింగ్ విద్యకే కాకుండా ▶మిగతా 2లో..

గోబ్యాక్ మోదీ

- విశాఖ స్టీల్‌ప్లాంటుపై స్పష్టమైన ప్రకటన చేయాలి
- విభజన హామీలు అమలు చేయాలి
- మోకాళ్లపై నడుస్తూ సీపీఐ వినూత్న నిరసన

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : విశాఖ స్టీల్ ఫ్లాంట్ పై మాట మార్చిన ప్రధాని మోదీకి విశాఖపట్నంలో పర్యటించే అర్హత లేదని సీపీఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు డిమాండ్ చేసారు. మోదీ విశాఖ పర్యటనను నిరసిస్తూ ప్రజలతో కలిసి, సిపిఐ నాయకులు, కార్యకర్తలు వినూత్న నిరసన ప్రదర్శన చేసారు. రాజమహేంద్రవరం జాంపేట సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద బుధవారం మోకాళ్ళపై నడుస్తూ గోబ్యాక్ మోదీ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. విశాఖ స్టీల్ ఫ్లాంటును ప్రైవేటు పరం చేయనని, ఫ్లాంట్ అమ్మకాన్ని రద్దు చేస్తున్నట్లు బహిరంగ ప్రకటన చెయ్యాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి.ఎం. పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ▶మిగతా 2లో..

సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలి

జెడ్పీ స్థాయీసంఘ సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ అధికారులను సూచించారు. ఆర్ అండ్ బి రహదారుల పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని చెప్పారు. బుధవారం స్థానిక జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా 1 నుండి 7 వరకు గల స్థాయి సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ గోపిమూర్తి, ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, జెడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న ఆర్ అండ్ బి రహదారుల పనుల పురోగతి, ఆర్ డబ్ల్యుఎస్ స్కీం కింద అమలు చేస్తున్న మంచినీటి పథకాల ఏర్పాటు, ఇరిగేషన్‌కు సంబంధించి కాల్వలకు నీటి విడుదల, తాత్కాలిక మరమ్మతులు, ఎంపి ల్యాడ్స్ వినియోగం, విద్యుత్‌కు సంబంధించిన సోలార్ వినియోగం, జిల్లాలో ఏర్పాటు చేస్తున్న మోడల్ సోలార్ గ్రామాలు, రైతులకు ఉచిత కరెంట్, జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుకు సంబంధించిన అంశాలు, ▶మిగతా 2లో..

నూరు శాతం రుణాలు గ్రౌండింగ్ చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు అందించే రుణాలను బ్యాంకర్లు నూరు శాతం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా వివిధ వర్గాలకు మంజూరు చేసే రుణాలపై ఎస్సీ, బీసీ కార్పొరేషన్లు, ఎల్ డి ఎం, డి ఆర్ డి ఎ, మెప్మా, పరిశ్రమల శాఖల అధికారులు, వివిధ బ్యాంకర్లతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సి, బిసి వర్గాల అభ్యున్నతికి స్వయం ఉపాధి, ఎంఎస్ఎం పథకాల కింద వివిధ రకాల సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఎస్సీ, బీసీ వర్గాల అభ్యున్నతికి, వారు ఆర్థికంగా స్థిరపడేందుకు ఎస్సీ వర్గాలకు 714 యూనిట్లకు రూ.22.38 కోట్లు సబ్సిడీ రుణాలను మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. సెర్ప్ ద్వారా 120 ఆటోలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. బీసీ వర్గాల స్వయం ఉపాధి పథకాలకు 1,901 మందికి రూ.36.49 కోట్లు, జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు 39 యూనిట్స్ కు రూ.3.08 కోట్లు, బి.సియేతర వర్గాలకు చెందిన కమ్మ, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, ఇతర వెనుకబడిన కులాలకు స్వయం ఉపాధి పథకాలు కింద 215 మందికి రూ.3.73 కోట్లు, జనరిక్ మెడికల్ షాప్స్ ఏర్పాటుకు 35 యూనిట్స్‌కు రూ.2.92 కోట్ల సబ్సిడీ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు కాపు కార్పొరేషన్ ఎంఎస్ఎంఈ పథకం 694 యూనిట్లను నెలకొల్పేందుకు రూ.13.88 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గాలకు మంజూరు చేసే రుణాల్లో మూడు, నాలుగు చక్రాల పాసింజర్ ఆటోలు, నాలుగు చక్రాల గూడ్స్ ట్రక్, పాడి గేదలు, ఆవులు, మేకలు, గొర్రెలు, హోటల్ తో క్యాటరింగ్, శారీ పాలిషింగ్, రోలింగ్, బ్యూటీ పార్లర్, ఫోటో స్టూడియో, టూరిజం ఫోటోషూట్, వెజిటబుల్ షాపు, సెల్ ఫోన్ రిపేర్ షాపు, తదితర యూనిట్లు నెలకొల్పు కునేందుకు బ్యాంకు ▶మిగతా 2లో..

పాడి పరిశ్రమతో అధిక ఆదాయం

విశాలాంధ్ర – రాజానగరం : ప్రస్తుత సమాజంలో పంటలు పండించే రైతులు పంటలే కాకుండా పాడి పరిశ్రమ ఏర్పాట్లుపై దృష్టిసారించాలని తద్వారా అధిక ఆదాయం ఆర్జించవచ్చని తూర్పు గోదావరి జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వై.జ్యోతిర్మయి అన్నారు. మండలంలోని కలవచర్ల గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రం(కెవికె)లో గ్రామీణ యువతకు

ఆరు రోజులుగా నిర్వహిస్తున్న శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు , మేకల పెంపకంపై నైపుణ్య శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆత్మ పిడి డాక్టర్ వై. జ్యోతిర్మయి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని యువతకు, రైతులకు వివిధ శిక్షణలు ▶మిగతా 2లో..

విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం

విశాలాంధ్ర - ఉంగుటూరు : విద్యాభివృద్ధికి ఎల్లప్పుడు మెర్సీ మిషన్ వెల్ఫేర్ సొసైటీ సహకారం అందిస్తుందని ఆ సొసైటీ చైర్మన్, బిషప్ అంబటి విజయ్ కుమార్ అన్నారు. బుధ వారం ఉంగు టూరు మండ లం నాచుగుంట శివారు కొత్తగూడెంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మెర్సీ మిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విజయ్ కుమార్ పుట్టినరోజు విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. శుభదిన్ భోజనంలో పిల్లలకు స్వీట్ ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాత విజయ్ కుమార్‌ను పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. వెంకటేశ్వరరావు, విజయ్ కుమార్ కుటుంబం, స్కూల్ టీచర్స్ కె. వెంకటలక్ష్మి, ఎన్.ఝాన్సీ రాణి, గంటి రవికుమార్, దాసరి కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-టి నరసాపురం: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం. లక్ష్మి తెలిపారు. కొత్త గూడెం అంగ న్వాడీ కేంద్రంను బుధవారం సందర్శించి పోషణ వాటిక పథకంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు ఆకుకూరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో 12 అంగన్వాడీ కేంద్రాలు పోషణ వాటిక పథకంలో ఎంపికైనట్లు తెలిపారు. 0-6 పిల్లలకు, గర్భిణీలు,బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఆకుకూరలు, కూరగాయలతో రక్త హీనత నివారించవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అంగన్వాడీ కార్యకర్త పి. పోసమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో స్టేట్‌బ్యాంకు భాగస్వామ్యం ప్రశంసనీయం

విశాలాంధ్ర- ఉంగుటూరు: సమాజ సేవలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం కావడం ప్రశంసనీయమని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నారాయణపురం శాఖ సిఎస్ఆర్ పథకంలో రూ.5 లక్షలతో నారాయణపురం కొబ్బరి తోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు విద్యాభివృద్ధికి అవసరమైన కంప్యూటర్లు, టేబుల్స్ పలు విద్య సామాగ్రి బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విద్యాభివృద్ధికి చేయూత ఇవ్వడం పట్ల బ్యాంకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దిడ్ల అలకనంద, ఉంగుటూరు మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు బందారు నాగరాజు, బ్యాంక్ ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

విశాలాంధ్ర-టి.నరసాపురం: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎ ఎస్ ఐ వి జయకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తిరుమల దేవి పేట గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిల్స్ విక్రయిస్తున్నారనే సమాచారంతో బుధవారం తన సిబ్బందితో దాడి చేసి 6500 రూపాయల మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆదాయం (1వ పేజీ తరువాయి)

అందిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన విజ్ఞానంతో యువత పశుసంవర్ధక రంగపరిశ్రమలను ఏర్పాటు చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కేవీకే హెడ్ డాక్టర్ వీఎస్ జీఆర్ నాయుడు మాట్లాడుతూ నిపుణుల సూచనలతో కాకుండా సోషల్ మాధ్యమంలో వచ్చే ప్రచారాలు నమ్మి పశువుల షెడ్లను ప్రారంభించడం వల్ల నష్టం వస్తుందన్నారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు సలహాలకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సంప్రదించవచ్చున్నారు. శిక్షణ తరగతులకు గొల్లప్రోలు, రాజానగరం, ప్రత్తిపాడు, తొండంగి, రాజమండ్రి రూరల్, అర్బన్ మండలాలకు చెందిన 15 మంది యువత హాజరయ్యారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కెవికె సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్‌లు డాక్టర్ రవీంద్ర సొంటెక్కే, టి.విజయవర్ధన్ పాల్గొన్నారు.

అమలుచేయాలి (1వ పేజీ తరువాయి)

మధ్యాహ్న భోజన పథకం తదితర శాఖల ప్రగతి తీరును సమావేశంలో చర్చించి తగు సూచనలు చేశారు. శాసనమండలి సభ్యులు గోపిమూర్తి మాట్లాడుతూ పాఠశాల విద్యా ప్రమాణ స్థాయి పెంచే దిశగా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమ ఫలాలు ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఏర్పాటుపై ప్రజలకు అవగాహన పెంచేలాగా విస్తృత ప్రచారం చేయాల న్నారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్తయిన అభివృద్ధి పనులు ప్రారంభం, రాబోయే రోజుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఈ నెలలోనే శంఖుస్థాపన కార్యక్రమాలు చేసేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, పలువురు జెడ్పిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

గ్రౌండింగు చేయాలి (1వ పేజీ తరువాయి)

లింకేజీ రుణాలను రూ.10 లక్షల వరకు అందజేయ నున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఓబిఎంఎం ఎస్ పోర్టల్‌లో జనవరి 8 నుండి జనవరి 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 20 నుండి 24 వరకు మండల, మున్సిపల్ అధికారులు బ్యాంకర్స్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. జనవరి 26, 27 తేదీల్లో దరఖాస్తులు తిరస్కరణలు ఉంటే తెలియజేస్తారని, లక్ష్యానికి అనుగుణంగా అవకాశం ఉంటే కొత్తవారిని చేర్చడం జరుగుతుందన్నారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 12 వరకు వివిధ దశల్లో అనుమతి పొందిన అనంతరం బ్యాంకులకు డాక్యుమెంట్స్ సమర్పించడం జరుగుతుం దని తెలిపారు. ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 26 మధ్య నియోజకవర్గాల వారిగా షెడ్యూల్ ప్రకారం రుణమేళాలను నిర్వహించి ప్రజా ప్రతినిధుల ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.విజయ ప్రకాష్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పుష్పలత, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్రప్రసాద్, డీఆర్డిఏ పిడి ఎంఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, మెప్మా అధికారి నాని బాబు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గోబ్యాక్ మోదీ (1వ పేజీ తరువాయి)

కాపాడతామని పదే పదే చేస్తున్న ప్రకటనల్లో వాస్తవం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంతంగా గనులు కేటాయిస్తూ ప్రధాని ప్రకటన చెయ్యాలని, ఖాళీగా ఉన్న ఐదు వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చెయ్యాలని డిమాండ్ చేసారు.ప్లాంట్ ఉన్న సామర్ధ్యానికి అనుగుణంగా ఉత్పత్తి జరగనివ్వడంలేదని, నష్టాల పేరుతో ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించడంలేదని విమర్శించారు. ప్రధాని మోదీ ఉద్యోగ, కార్మికుల వ్యతిరేకి అని మధు పేర్కొన్నారు.లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న విశాఖ ఉక్కును నట్టేటముంచుతూ అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఉన్న ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు ఏర్పాటుకు ఆఘమేఘాల మీద ఏర్పాటు చేస్తున్నారని విమర్శిం చారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతుందని, వెంటనే ఆప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చెయ్యాలని కోరారు. నిర్వాసితులకు వెంటనే పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, జట్లు సంఘం ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పి.లావణ్య కొండవతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చింతలపూడి సునీల్, సిపిఐ నాయకులు నల్లా రామారావు, బి.నాగుబాబు, మున్సిపల్ అధ్యక్షులు రమణ బేగం, జట్ల సంఘం నేత దేముడు బాబు, వెంక్రట్రావు, దుర్గాప్రసాద్ ఉమ తదితరులు పాల్గొన్నారు.

ఫీజులు చెల్లించండి (1వ పేజీ తరువాయి)

ఉన్నత విద్యా కోర్సులలో దాదాపు అన్నింటికి ఈ పథకాన్ని వర్తింప జేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఈ పథకంపై కొంత శీత కన్ను వేసింది. కొంత అలస్యంగా అయినా నిధులు విడుదల అవుతుండేవి. 2018 చివరి నాటికి బకాయిలు కోట్లల్లోకి చేరడంతో యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు పడి విద్యార్థులను వేధింపులకు గురి చేశాయి.

2019 నుంచి మారిన విధానం

2019లో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి టిడిపి ప్రభుత్వం పెట్టిన బకాయిలు చెల్లించి కళాశాలలు యాజమాన్యా లకు, విద్యార్థులకు ఉపశమ నం కలిగించారు. ఈ పథకంలో కొన్ని మార్పులు చేశారు. అప్పటివరకు యాజమాన్యాల ఖాతాలకు ఫీజు రియంబర్స్‌మెంట్ జమఅవుతుండగా ఆ విధానాన్ని మార్చి విద్యార్థుల తల్లుల ఖాతాలలోకి నేరుగా వేసే విధానాన్ని తీసుకువచ్చారు. ఈ విధానం కొంత విమర్శలకు దారితీసినా జగన్ ప్రభుత్వం అలాగే కొనసాగించింది. ఎప్పటి కప్పుడు ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులు జరపడంలో పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదు. 2024 ప్రారంభంలో ఫీజు చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో ఎన్నికలు ముంచుకు రావడంతో ఎన్నికల కోడ్ కారణంగా చెల్లింపులు ఆగిపోయాయి. అనం తరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నూతన ప్రభుత్వం మరలా ఫీజు రియంబర్స్‌మెంట్ యాజమాన్యాల ఖాతాలోకి వేయాలని నిర్ణయించింది. దీంతో కళాశాలల యాజమాన్యాలు సంతోషం వ్యక్తం చేశాయి. కూటమి ప్రభుత్వం ఇంతవరకు నిధులు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారు. డిగ్రీ పూర్తి అయినా సరే ధ్రువ పత్రాలు ఇవ్వడం లేదని విద్యార్థులు వాపోతు న్నారు. ఇటువంటి కారణాల చేత పలువురు పేద విద్యార్థులు చదువుకు స్వస్తి చెప్పాల్సిన పరిస్థితులు దాపురించాయి. కళాశాలలు అటు విద్యార్థులను వదులుకోలేక.. ఆర్థికంగా కూడా ఎంతో సతమతమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి తమకు ఎదురవుతున్న అవమానాలు, ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆపద సమయంలో అందించే సాయం ఉపయుక్తకరం : ఎమ్మెల్యే బడేటి

– ఏలూరులో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : ఆపద సమయంలో అందించే సాయం అవసరార్ధులకు అత్యంత ఉపయుక్తమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. నియో జకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు కోటి రూపాయల విలువైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 9 మందికి 11 లక్షల 74 వేల 800 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదలకు అనారోగ్య పరిస్థి తులు మరింత భారం కాకూడదనే ఆలోచనతోనే కూటమి ప్రభుత్వాధినేతలు గతంలో ఎన్నడూలేని విధంగా ఎన్టీఆర్ వైద్య సేవల్ని అందుబాటులోనికి తీసుకువచ్చారన్నారు. ఆ సేవల పరిధిలోకి రాని వైద్యసేవలను కూడా పేదలకు అందాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఏలూరు నియోజక వర్గంలో సుమారు కోటి రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులకు అందజేసినట్లు ఎమ్మెల్యే చంటి తెలిపారు. ఇందుకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి సాయం కొండంత ధైర్యాన్నిస్తుందని ఐఎఫ్ టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

ఎంపి పుట్టా మహేష్‌చే టీడీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-టి నరసాపురం: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ చేతుల మీదగా మండలంలోని బయ్యనగూడెంలో మాజీ ఎంపిపి చైర్మన్ పారేపల్లి రామారావు ఇంటివద్ద తెలుగు దేశం పార్టీ ఆధ్వ ర్యంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్‌తో కలిసి టిడిపి నూతన క్యాలండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఏలూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, తోట లక్ష్మినారాయణ, జోనుబోయిన సోంబాబు, గండ బోయిన శ్రీను, వాసిరెడ్డి మోహన్‌రావు, శేష తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే బాలరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పుట్టినరోజు సంద ర్భంగా ఆయన స్వగ్రామ మైన జీలుగుమిల్లి మండ లం బర్రింకల పాడులో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొయ్యలగూడెం మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు ఏలేటి చినతుక్కయ్య, శాసనసభ్యులకు జ్ఞాపిక అంద జేశారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు జ్ఞాపికను అందజేసిన వారిలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట వీర వెంకట సత్యనారా యణ, ముప్పిడి చిన్నబాబు, మాధవ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్.టి.యు.సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆగిరిపల్లి మండల శాఖ గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారంతో దిగ్విజ యంగా ముగిసిందని ఎస్టీయు మండల అధ్యక్ష, కార్యదర్శులు మక్కే వేణుగోపాల రావు, కొవ్వలి కోటమ్మ తెలిపారు. మండలంలోని దాదాపు 170 మంది ఉపాధ్యాయులు రాష్ట్రోపాధ్యాయ సంఘ సభ్యత్వాలు స్వీకరించారని దీంతో మండలంలోని ఉపాధ్యాయ సంఘాలలో అతిపెద్ద సంఘంగా ఏలూరు జిల్లాలో రెండవ అతిపెద్ద ఎస్టీయూ శాఖగా అవతరించిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ డిఏలను వెంటనే ప్రకటించి డిఏ బకాయిలను, ఏపీ జీఎల్ఐ ఫైనల్ పేమెంట్స్, పీఎఫ్ లోన్లను వెంటనే విడుదల చేయాలని, గతంలో మాదిరి ఉపాధ్యాయులకు ఫెస్టివల్ అడ్వాన్సులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొదటి తేదీనే జీతాలు ఇవ్వాలని, పిఆర్సి కమిషన్ను త్వరగా నియమించి 30శాతం ఐఆర్ను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు ఉమ్మడి కృష్ణాజిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి చౌటపల్లి సురేష్ కుమార్, ఏలూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడి నరసింహారావు, ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ హక్, మండల ఆర్థిక కార్యదర్శి అంకం వెంకటేశ్వరరావు,మహిళా కార్యదర్శి షేక్ రజియా బేగం సీనియర్ నాయకులు ఎన్ ఏ విశాల్,జెట్టి జోసఫ్ బాబు, సిహెచ్ బాలస్వామి, ఎం. సుగుణరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఆధారిత అభివృద్ధిపై అవగాహన

విశాలాంధ్ర-లింగపాలెం: ఉపాధి పథకంలో వ్యవసాయ అనుబంధ పనులకు సంబంధించి 60 శాతం అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని, వీటిని అమలు చేసే కార్యక్రమంలో భాగంగా లింగపాలెం, ముసునూరు, చాట్రాయి మండలాలకు చెందిన క్షేత్రస్థాయి సహాయకులకు అవగాహన కలిగించే కార్యక్రమాన్ని బుధవారం లింగపాలెంలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత పనులే ఎక్కువమంది ప్రజలకు జీవనాధారంగా ఉన్నాయని ఉపాధి పథకంలో వ్యవసాయ పనులను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని గుర్తించి వాటిని అమలు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏపీవో వరలక్ష్మి తెలిపారు. దాదాపు 50 మంది క్షేత్రస్థాయి పరిశీలకులకు బుధవారం అవగాహన కల్పించారు. ఏ పనుల వల్ల రైతులకు, వ్యవసాయ కూలీలకు ఉపయోగం ఉంటుందో గుర్తించి ఆ పనులను చేయాల్సి ఉందని రిసోర్స్ పర్సన్స్ నరసయ్య, చంద్రమోహన్, జయ కుమార్ వివరించారు. వ్యవసాయపరమైన మొక్కలు నాటిన తర్వాత అవి పెరగటానికి క్షేత్రస్థాయిలో ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయాలపై సూచనలు చేశారు. ఉపాధి పథకంలో ఏ పని చేసినా అది ఉపయోగపడే విధంగా ఉండాలనేదే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో వెల్లడించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పేదలకు వరం

విశాలాంధ్ర- ఉంగుటూరు : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పేదింటికి వరమని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బుధవారం ఉంగుటూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అంద జేశారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉంగుటూరు నియోజకవర్గంలో ఎన్నో లక్షల రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధిత కుటుంబాలకు అందజేసినట్టు తెలిపారు. భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు మండలాల్లో ఐదుగురు బాధితులకు రూ. 8 లక్షల 59 వేలు సీఎంఆర్ఎఫ్ కింద చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

రెండో పంటకు తమ్మిలేరు నీరందించేందుకు చర్యలు

విశాలాంధ్ర - లింగపాలెం : తమ్మిలేరు రిజర్వాయర్ నుంచి ఆయకట్టులోఉన్న కొన్ని భూములకు సాగునీటి కొరత లేకుండా నీటిని సరఫరా చేసేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. రెండో పంటకు నీటిని అందించడంలో రైతుల మధ్య వివాదాలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలను ఇరిగేషన్ అధికా రులు తీసుకుంటున్నారు. రిజర్వాయర్లో 1.5 టీఎంసీ నీటి నిల్వలు ఉన్నాయి. నీటి నిల్వనుబట్టి రెండో పంటకు నీటి సరఫరా చేయటం జరుగుతూ వస్తుంది. ఈ ఏడాది ఏ ప్రాంతానికి సాగునీటి అవసరం ఉందో గుర్తించి ఆ ప్రకారం నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పాలవాగు ఆయకట్టు పరిధిలో దాదాపు 2వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉంది. ముసునూరు మండలంలోని గుల్లపూడి, గుడిపాడు, లోపూడి ప్రాంతాల రైతులు కొంత నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై అధికా రులు పరిశీలన చేశారు.

రిజర్వాయర్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకొని నీటిని విడుదల చేయటం జరుగుతుందని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఎస్ఇ దేవ ప్రకాష్ తెలిపారు.

విద్య, నైపుణ్యాలే భవిష్యత్తుకు మార్గం

విశాలాంధ్ర-మండవల్లి: సమాజం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులకు వాస్తవికతతో కూడిన జ్ఞానాన్ని అందించడం ద్వారా వారి సమగ్రాభివృద్ధికి దోహదం చేయడమే కాకుండా మంచి సమాజ నిర్మాణం జరుగుతుంది. మండవల్లి మానవతా స్వచ్ఛంద సంస్థ శాఖ అధ్యక్షులు గుడివాడ గణేష్కుమార్ ఆధ్వర్యంలో చింతపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి.రవికుమార్ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి కృష్ణాజిల్లా మానవతా కెరియర్ గైడెన్స్ చైర్మన్ ఆచార్య సూదాబత్తుల విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు వాస్తవాలను ఆచరింప చేయడం ద్వారా వారు కోరుకున్న విజయాలకు ఉత్తమమైన మార్గం ఏర్పడుతుందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి గల అనేక ఉన్నత విద్య, వృత్తి విద్య, ఉద్యోగ,వ్యాపార,పరిశ్రమల అవకాశాలను విపులంగా వివరించారు. విద్యార్థులకు గల ప్రతిభకు సరిపడే ఎటువంటి కోర్సు,ఎటువంటి సబ్జెక్టులను

ఏ విధంగా ఎంచుకునే క్రమంలో పరిగణనలోకి తీసుకోవలసిన అంశాలను వివరించారు.

గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన 6,7,8,9 తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్,మెమెంటో,ఆర్థిక ప్రోత్సాహకాలను అందించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మానవత సంస్థ చైర్మన్ కొండ్రెడ్డి వెంకట సత్యనారాయణ, కార్యదర్శి మండెం సత్యనారాయణ, కో చైర్మన్ గుర్రం శ్యాంకుమార్, సభ్యులు సయ్యద్ జమీల్ అహ్మద్, రత్నారావు, మండవల్లి మానవత కార్యదర్శి సమయం ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత భూములపై పునఃపరిశీలన చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములను పునఃపరిశీలన చేయాలని సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు.అమరావతి నుంచి సి సి ఎల్ ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరయ్యారు. నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పరిశీలించాలని జయలక్ష్మి తెలిపారు. ఇప్పటివరకు పశ్చిమగోదావరి జిల్లాలో 57 శాతం పరిశీలన జరిగిందన్నారు. మిగిలిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిశీలించాలన్నారు. రెవెన్యూ సదస్సులో నమోదైన అర్జీలన్నిం టిని సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని చెప్పారు. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న భూమి సమస్యలన్నీ పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పరిష్కారంలో అధికారులు నిర్లిప్తత ప్రదర్శించారాదన్నారు. తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీ సర్వేలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు తక్షణమే

పరిష్కారం చూపాలన్నారు. నమోదైన అర్జీలు గడువులోగా పరిష్కరించాలని ఆమె చెప్పారు.

సమావేశంలో ల్యాండ్ సెక్షన్స్ సూపరింటెండెంట్ సిహెచ్.రవి కుమార్, కోఆర్డినేషన్ సెక్షన్ ఇంచార్జ్ సూపరిం టెండెంట్ మట్రావు సన్యాసిరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపయోగకరంగా ఎస్టీయూ స్టడీ మెటీరియల్

విశాలాంధ్ర-కాళ్ళ : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రతిష్ఠాత్మకంగా తయారుచేసిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడు తుందని విద్యాశాఖ అధికారి రవీంద్ర అన్నారు. బుధవారం కాళ్ల మండలం

ఏలూరుపాడు జిల్లా పరిషత్ హైస్కూల్, బొండాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో, ఏలూరుపాడు హైస్కూల్లో పనిచేస్తున్న కట్ట వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో మొత్తం 150 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మెటీరియల్ సుమారు 6500 రూపాయలు విలువ చేసేవి ఉచితంగా అందించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా దాత కట్టా వెంకటేశ్వరరావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ మండల విద్యాశాఖ అధికారి ఎ. రవీంద్ర, ఏలూరుపాడు ప్రధానోపాధ్యాయులు, బొండాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి వర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జనార్దన్రావు, మండల అధ్యక్షులు పాపారావు, జిల్లా కార్యదర్శి మోహన్బాబు, ఎస్టియు సీనియర్ నాయకులు మన్నె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కోడిపందాలు, జూదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర -లింగపాలెం : గ్రామాలలో కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ నజీమ్ హెచ్చరించారు. సంక్రాంతిని పురస్కరించుకొని జూద క్రీడలు నిర్వహించ కుండా ఉండటానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూదాల నివారణకు సంబంధించి ఆసన్నగూడెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కోడిపందాలు, జూదాల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు. హైకోర్టు ఉత్తర్వుల అనుసరించి ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జూదాల నివారణకు ప్రతి గ్రామంలో కమిటీలను నియమించామని అన్నారు. వీటితోపాటు అన్ని గ్రామాలలో నిఘా పెట్టామని పేర్కొన్నారు. పోలీసులు,రెవెన్యూ, పంచాయతీ శాఖలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందించినట్లు ఈయన వివరించారు. జూదగాళ్లపై ముందస్తు కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. కోడిపందాలను, జూదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరారు.

ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి రూ. 50 వేలు ఫీజు వితరణ

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం లయన్స్ క్లబ్ సభ్యులు అందరు నిడమర్రు మండలం బావాయిపాలెం గ్రామానికి చెందిన ఎం. సుధాకర్ పంజాబ్ లవ్లీ యూనివర్సిటీలో బిఇ మైక్రోసాఫ్ట్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి కాలేజీ ఫీజు కొరకు 50 వేలు రూపాయలు ఆర్థికసహకారం అందించారు. గురువారం చెక్కును లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈపూరు సత్యనారాయణ నివాసంలో విద్యార్థికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్క్లబ్ అధ్యక్షులు నాగేశ్వరరావు, క్లబ్ కోశాధికారి విశారద, వెల్లంకి నరేష్, కిలారి రవిబాబు, రావూరి నాగరాజు, కాళ్ళకూరి సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయిగూడెం తహసీల్దారును సస్పెండ్ చేయాలి : నేడు కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

విశాలాంధ్ర-కామవరపుకోట: బుట్టాయిగూడెం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యాలయాన్ని అక్రమంగా కూల్చివేయించిన ఘటనలో తహసీల్దారును సస్పెండ్ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయం పడగొట్టడానికి తహసీల్దార్ నైతిక బాధ్యత వహించి తిరిగి మళ్లీ సిపిఐ కార్యాలయాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇటీవల పోలవరం నియోజకవర్గంలో భాగమైన బుట్టాయిగూడెం మండలంలోని పలు గ్రామాలలోని గిరిజన, గిరిజనేతరులు సిపిఐ నిర్వహిస్తున్న జాతీయ ప్రజాస్వామ్య, విధానాలకు ఆకర్షితులై వందలాదిమంది సిపిఐలో చేరుతుంటే సహించలేని కొందరు దళారుల ప్రోద్బలంతో తహసీల్దార్ సీపీఐ కార్యాలయాన్ని కూల్చడం సిగ్గుచేటన్నారు. దీనికి నిరసనగా 9వ తేదీ గురువారం ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతోందని కామవరపుకోట మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల సభ్యులు ఈ ధర్నాలో పాల్గొనాలని కోరారు.

నేడు పిఎం సూర్య ఘర్ పై కలెక్టర్ సమావేశం

విశాలాంధ్ర -భీమవరం: పిఎం సూర్య ఘర్ సోలార్ ప్రాజెక్ట్ పై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించే సమావేశానికి గృహాలకు సోలార్ అమర్చుకున్న లబ్ధిదారులు, కొత్తగా దరఖాస్తులు పెట్టుకున్న వారు హాజరుకావాలని విద్యుత్ శాఖ కార్యాలయ వర్గాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశం మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు హాజరుకావాలని వారు సూచించారు.

నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేయాలి

- ఎంపీ పుట్టా మహేష్
- రూ. 97 కోట్లతో యుద్ధ ప్రాతిపదికన ఆర్ అండ్ బి పనులు

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : జిల్లాలో రూ.97 కోట్లతో చేపట్టిన ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లాప్రజా పరిషత్‌లో చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి పుట్టా మహేష్ మాట్లాడుతూ గుంతలు రహిత ఏలూరు జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికా రులు పనిచేయాలని కోరారు. జిల్లాలో కీలకమైన ఏలూరు, జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారులతో పాటు మరికొన్ని రహదారుల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. జిల్లాలో కైకలూరు, ఉంగుటూరు, పోలవరం, దెందులూరు, చింతలపూడి నియోజక వర్గాల పరిధిలో 13 రహదారుల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. కొద్దిపాటి వర్షాలకే బురద బారినపడి ప్రయాణికులు గత 5 సంవత్సరాల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వాటిని అధిగమిం చేందుకు కూటమి ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు జిల్లాకు రూ.97 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిం దన్నారు. ఆ పనులు పూర్తి నాణ్యతతో నిర్దేశించిన సమయం లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సంక్రాంతి నాటికి గుంతలు రహిత ఏలూరు జిల్లాగా రూపుదిద్దుకోవా లని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. సమా వేశంలో ఎమ్మెల్సీ గోపిమూర్తి, ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, జెడ్పి సిఇఒ కె. సుబ్బారావు, పలువురు జెడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రకటన

ఆన 2025వ సం. జనవరి నెల 08వ తారీకున నా క్లయింటయినటువంటి పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెం మున్సిపాలిటీలోని తాళ్ళ, ముదునూరుపాడు గ్రామం మారుతీస్వామి వారి గుడివీధిలో ఉన్నటువంటి, గొర్రెల వెంకట సుబ్బారావు గారి కుమారుడు వెంకట శ్రీనివాసులు గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని నా క్లయింటు ది. 09-10-2000వ తేదీన వారి కుటుంబ సభ్యులు వద్ద నుండి తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు కాబడినట్టి హక్కు విడుదల దస్తావేజు నెం. 3909/200 రు మరియూ సదరు డాక్యుమెంటుకు ది. 05.01.2001న జరిగిన సవరణ దస్తావేజు నెం. 85/2001 ద్వారా పొందియున్నారని మరియూ ఆనాటి నుండి దిగువ షెడ్యూలాస్థిని సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారని తెలిపియున్నారు. మరియూ నా క్లయింటు బ్యాంకుల నుండి గాని, ఫైనాన్షియల్ ఇన్సిట్యూషన్స్ నుండి గాని ఋణము పొందుగోరు నిమిత్తం బ్యాంకులను సంప్రదించుట జరుగుచున్నది. కావునా సదరు దిగువ షెడ్యూలాస్థియందు ఎవరికైననూ ఎట్టి క్లెయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్న యెడల ఈ దిగువ తెలిపిన అడ్రసుకు స్వయముగా కాని రిజిష్టరు పోస్ట్ విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా కాని 10 రోజులలోపు తెలియచేయగలరు. **షెడ్యూలు:-** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలోని, తాళ్ల ముదునూరుపాడు గ్రామం తాలూకూ మారుతీస్వామి గుడివీధిలోని 10వ బ్లాకు, 26వ వార్డులోని, పాత డోరునెం. 10-36-9 రుగాను మరియూ ప్రస్తుత డోర్.నెం. 10-36-5రుగా ఉన్నట్టి ఆస్థికి సదరు తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ వారు ఇచ్చిన కార్పొరేషన్ సర్టిఫికేట్ దాఖలా ఆర్.యస్.నెం.1/1రు దాఖలా ఆస్తికి **హద్దులు: తూర్పు:** కునిరెడ్డి పెద వీరన్న గారి స్థలం-అ.71.3లు, **దక్షిణం:** బోజంకి పెంటయ్య గారి స్థలం-అ.57.3లు **పడమర:** అ.12.0లు వెడల్పు గల బజారు-అ.70.6లు, **ఉత్తరం:** అ.12.0లు వెడల్పు గల బజారు-అ.56.6లు-యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 448.0లు లేక చ.మీ. 374.53ర్లు స్థిరాస్తి స్థలము హక్కున్నూ అందులో నిర్మించియున్న యావత్తు కట్టడములతో సహా మరియు అందుగల యావత్తు ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

సి.యస్.యస్.ఆర్.వేణుగోపాల్, అడ్వకేట్
26-20-15, 2వ ఫ్లోరు, స్వామి వీధి, గాంధీనగర్,
విజయవాడ. సెల్: 9848234515

తేది.08-01-2025
విజయవాడ

యువత సాంప్రదాయ క్రీడలపై మక్కువ చూపాలి

విశాలాంధ్ర - కలిదిండి: యువత సాంప్రదాయ క్రీడలపై మక్కువ చూపాలని రూరల్ సిఐ వీర రవి కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని సానా రుద్రవరం గ్రామ సచివాలయం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యువత కోడిపందాలు, పేకాట, గుండాట, చిత్తులాట తదితర ఆటలు వైపు వెళ్లకుండా వాలీబాల్, క్రికెట్, బాల్ బ్యాడ్మింటన్, ఆటల వైపునకు మక్కువ చూపేలా తల్లిదండ్రులు ప్రేరేపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.వెంకటేశ్వరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైను ఆక్రమించారంటూ మహిళల ఆందోళన

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెంలో డ్రైనేజీ నీరు వెళ్లకుండా ఆక్రమణ ఉందని దీన్ని తొలగించాలంటూ మహిళలు రోడ్డుపై బైఠాయించారు. ధర్మాజీ గూడెంలోని సహకార సంఘ కార్యాలయ సమీపంలో డ్రైనేజీ స్థలఆక్రమణపై వివాదం కొంతకాలంగా జరుగుతుంది. ఒక హోటలుకు చెందిన యజమాని స్థలం ఆక్రమించుకోవడం వల్ల ఈ సమస్య తలెత్తిందని ఈ ప్రాంత వాసులు ఆరోపిస్తుండగా, ఇది తన సొంత స్థలం అంటూ హోటలు యజమాని పేర్కొంటున్నాడు. ఈ వివాదం వల్ల డ్రైన్ నీరు బయటకు పోక ఇళ్ల మధ్య నిల్వ ఉంటున్నది. దీనిపై ఆగ్రహించిన మహిళలు రోడ్డుపై బైఠాయించారు. దీంతో ప్రధాన రహదారిలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ సమస్య నెలకొంది. పోలీసులు, గ్రామ పెద్దలు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన చేస్తున్న వారు శాంతించారు. నిరసనను విరమించారు. దీనిపై తగు నిర్ణయం తీసుకొని డ్రైన్ నీరు వెళ్లటానికి ఆటంకం కలిగించవద్దని వీరంతా అధికారులను, పెద్దలను కోరారు.

సోలార్‌ప్లాంట్ సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బివిస్సీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదివే విద్యార్థులు పశ్చిమ గోదావరి జిల్లా గొల్లగూడెం గ్రామంలో ఏపీ జెన్‌కో, ఏపీ జివిఎల్ 5 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను బుధవారం సందర్శించారు. ఈ క్షేత్ర పర్యటనలో 37 మంది విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. విద్యార్థులతో కలిసి ఈ యాత్రలో పాల్గొని, పునరుత్పాదక ఇంధన వనరులపై అవగాహన, దేశ సుస్థిర అభివృద్ధిలో వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ పర్యటనకు వైస్ ప్రిన్సిపాల్ పి. మధురాజు, అధ్యాపకులు కె.వి. గణేష్ కుమార్, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు కె. గిరిబాబు, లక్ష్మి కుమారి విద్యార్థులతో కలిసి సోలార్ ప్లాంట్ ను సందర్శించారు. యాత్ర సందర్భంగా సోలార్ పవర్ ప్లాంట్ సైట్ ఇంజినీర్ కె. నాగ పెద్ది గంగాచారి, సైట్ ఇంచార్జి పి.గోపి, టెక్నీషియన్ సి. హెచ్. రాజు విద్యార్థులకు సౌరశక్తి ఉత్పత్తి విధానం, ఫోటోవోల్టాయిక్ టెక్నాలజీ, శక్తి ప్రసరణ, ప్లాంట్ ఆపరేషన్ల గురించి వివరించారు.

ఇళ్ల స్థలాల కేటాయింపునకై 10న ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెంటపాడు : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ, సీపీఐ పిలుపుమేరకు ఈనెల 10వ తేదీ శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం అర్హులుగా గుర్తించి, స్థలాలు కేటాయించని ప్రతి లబ్ధిదారులు, ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు పాల్గొనాలని తెలిపారు. గత ప్రభుత్వం అభాగ్యులైన నిరుపేదలను నిర్లక్ష్యం చేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ఇచ్చిన హామీల మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు మంజూరు చేయాలని, ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. పెంటపాడు మండలం లోని పెంటపాడు, జట్లపాలెం, వల్లూరుపల్లి, కే.పెంటపాడు, ఆకుతీగపాడు గ్రామాలలో గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు కేటాయించలేదని ఆయా గ్రామాల వారు పదవతేదీ జరగ బోయే మహాధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 9(5), మరియు 9(1) కింద రుణగ్రహీతకు స్థిర ఆస్తి అమ్మకపు నోటీసు

తేదీ: 09-01-2025

టు,
1.శ్రీ యాదగిరి నారాయణపురపు, తండ్రి నారాయణపురపు గంగరాజు (రుణగ్రహీత)
2. శ్రీమతి పద్మ నారాయణపురపు (సహ-రుణగ్రహీత), ఆర్/ఓ. డి.నెం. 2-131, ఏపూరు, పెదపాడు, హనుమాన్ జంక్షన్, పశ్చిమగోదావరి జిల్లా, ఏపి-521105.

విషయం: సర్ఫేశీ చట్టం, 2002 కింద హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ద్వారా హామీగా పెట్టిన ఆస్తి విక్రయం
రిఫరెన్స్: రుణ ఖాతా నం. No. AP/VWD/BENZ/A000000046
డియర్ మేడమ్(లు)/ సర్(లు),

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టం చదివేది) కింద రూపొందించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల యొక్క రూల్ 2(ఎ) ప్రకారం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు 54-20-10/1ఎ, ఫ్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, పిన్- 520 008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న ఎం/ఎస్. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పేర్కొనేది) అధీకృత అధికారిగా నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నియమాలు 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును జారీ చేడమైనది. అదే క్రింది విధంగా ఉంది:-

1. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనల కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి మీకు పంపిన నోటీసులో ప్రస్తావించిన విధంగా స్థిర ఆస్తి(హామీగాపెట్టిన ఆస్తి)కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద పొందుపరచిన నిబంధనల కింద సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించి **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) ద్వారా తేదీ: 20-07-2024న రోజువారీ వార్తాపత్రికలు అంటే 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి'లో** ప్రచురించిన జారీ చేసిన **16-07-2024** నాటి స్వాధీనత నోటీసును మరియు హామీగా పెట్టిన ఆస్తి వద్ద స్పష్టమైన ప్రదేశంలో అతికించిన నోటీసును దయచేసి చదువగలరు.

2. ఈ రోజు వరకు, మీరు మీ బకాయిలను పూర్తిగా హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి చెల్లింపు చేయనందున సర్ఫేశీ చట్టం మరియు దానికింద రూపొందించిన నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తిలో దిగువ పేర్కొన్న భాగాన్ని విక్రయించాలని హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ప్రతిపాదిస్తోంది. హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ హామీగాపెట్టిన ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని భావిస్తోంది. హామీగా పెట్టిన ఆస్తి అత్యధిక బిడ్/కొనుగోలు ధరను అందించే ఉద్దేశిత కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుతుంది. ఇది నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ.8,70,000/- (ఎనిమిది లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)** కంటే తక్కువగా ఉండదు.
సీలువేసినబిడ్/ఆఫర్‌ను సమర్పించడానికి చివరి తేదీ: **24-01-2025** మరియు
వేలం తేదీ: 25-01-2025.
వేలం నోటీసు కూడా తేదీ:09-01-2025న రెండు రోజువారీ వార్తాపత్రికలలో అంటే వరుసగా **'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' మరియు 'విశాలాంధ్ర'లో** ప్రచురించబడింది.

3. మీరు పొందిన రుణానికి సంబంధించి రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలలో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం **06-01-2025 నాటికి రూ.40,80,539/- (నలభై లక్షల ఎనభై వేల ఐదువందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** లను తదుపరి వడ్డీ పీనల్ వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు వచ్చిన **15 రోజులలోపు** చెల్లించడంలో విఫలమయినట్లయితే ఈ క్రింద పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి వేలం/ప్రైవేట్ ఒప్పందంలో విక్రయించబడుతుందని మేము మీకు నోటీసు ఇవ్వడమైనది.
ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినప్పటికీ రిజర్వ్ ధరకు సమానమైన బిడ్ రాలేదు. నిర్ణీత గడువులోగా మీరు మొత్తం బకాయిలను చెల్లించనట్లయితే మీకు తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వబడదు మరియు దిగువ పేర్కొన్న హామీగాపెట్టిన ఆస్తి ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. హామీగాపెట్టిన ఆస్తి విక్రయించగా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి మీరు చెల్లించాల్సిన రుణం మొత్తంలో ఏదైనా మిగిలి ఉంటే... అది మీ నుండి వసూలు చేయబడుతుందని గమనించగలరు.

స్థిర ఆస్తి యొక్క వివరాలు (హామీగా పెట్టిన ఆస్తి) :
పశ్చిమ గోదావరి జిల్లా, పట్లూరు ఎస్ఆర్ఓ పరిధిలు, పశ్చిమగోదావరి జిల్లా పట్లూరు సబ్ డివిజన్, పెదపాడు మండలం, ఏపూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సమీప డి.నం.2-203, ఆర్.ఎస్.నం.151లో ఉన్న 137.00 చదరపు గజాలు లేదా 114.55 చదరపు మీటర్ల విస్తీర్ణపు ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: జుజ్జవరపు గంగయ్యకు చెందిన భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: కొప్పాక ఏసుకు చెందిన భూమి, దక్షిణం: ఈ ఆస్తి, జోగి సాయిబాబు మరియు జుజ్జవరపు గంగయ్య యొక్క ఉమ్మడి దారి.

మీ విశ్వాసపాత్రుడు,
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
(అధీకృత అధికారి)

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ ఆఫీసు: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామా: H.No.54-15-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

స్థిరాస్తి వివరములు

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESGPR01017392,1308536, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా:- శ్రీ శెట్టి అశోక్, తండ్రి: ఫకీర్, శ్రీమతి శెట్టి జ్యోతి, భర్త: అశోక్, సర్వే నెం.785/2, హెచ్ నెం.6-254, కొత్తపేట వీధి, యెడవోలు, దేవరపల్లి, పశ్చిమ గోదావరి, ఎ.పి-534 316 & హామీదారు పేరు మరియు చిరునామా: శ్రీ కనికిపాటి నాగేశ్వరరావు, హెచ్ నెం.5-250, యస్సి కాలని వీధి, యెడవోలు, దేవరపల్లి, పశ్చిమ గోదావరి, ఎ.పి-534 316. డిమాండ్ నోటీసు తేది: 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,74,687/- (ఒక లక్ష డెబ్బైనాలుగువేల ఆరువందల ఎనభైఏడు రూపాయలు) స్వాధీన పరచుకున్న తేది:03-01-2025, స్థిరాస్తి వివరములు: సర్వే నెం.785/2, హెచ్ నెం.6-254, కొత్తపేట వీధి, యెడవోలు, దేవరపల్లి, పశ్చిమ గోదావరి, ఎ.పి-534 316 లోని 121 చ.మీ.ల ఆస్తికి హద్దులు: పడమర: జొన్నకూటి రాంబాబు గారి ఇల్లు, తూర్పు: దేవరపల్లి ఇంద్రమ్మ గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, ఉత్తరం: ఉప్పవమ్మ గారి ఖాళీ స్థలం.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESGPR00649986,792842, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా:- శ్రీ పడిలం శ్రీను, పడిలం విజయ, సర్వే నెం.785/2, హెచ్ నెం.5-175, అంబేద్కర్ వీధి, యెడవోలు, దేవరపల్లి, పశ్చిమ గోదావరి, ఎ.పి-534 316. హామీదారు పేరు మరియు చిరునామా: శ్రీ పడిలం దుర్గారావు, హెచ్ నెం.4-49, జడియం వర్రి వీధి, యెడవోలు, దేవరపల్లి, పశ్చిమ గోదావరి, ఎ.పి-534 316. డిమాండ్ నోటీసు తేది: 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,19,657/- (ఒక లక్ష పందొమ్మిదివేల ఆరువందల యాభైఏడు రూపాయలు) స్వాధీన పరచుకున్న తేది:03-01-2025, స్థిరాస్తి వివరములు: సర్వే నెం.785/2, హెచ్ నెం.5-175, స్కూల్ వీధి, యెడవోలు, దేవరపల్లి, పశ్చిమ గోదావరి, ఎ.పి-534 316 లోని 121 చ.మీ.ల ఆస్తికి హద్దులు: పడమర: పంచాయితి రోడ్డు, తూర్పు: పంచాయితి రోడ్డు, దక్షిణం: యల్లైక శ్రీను గారి ఇల్లు, ఉత్తరం: మిండా వెంకటేష్ గారి ఇల్లు.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESELU00820397,1022163, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా:- శ్రీ కిలాడి వెంకన్నబాబు, తండ్రి: రమణ, కిలాడి రమణ, తండ్రి: వీరాస్వామి, కిలాడి దుర్గ, భర్త: రమణ, సర్వే నెం.126, హెచ్ నెం.10-55, కొమడవోలు గ్రామం, ఏలూరు, ఎ.పి-534 004. హామీదారు పేరు మరియు చిరునామా: శ్రీ యల్లల ఏసుబాబు, తండ్రి: లక్ష్మి, హెచ్ నెం.10-53, కొమడవోలు గ్రామం, ఏలూరు, ఎ.పి-534 004. డిమాండ్ నోటీసు తేది: 20-10-2023, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,12,928/- (ఒక లక్ష పన్నెండువేల తొమ్మిదివందల ఇరవై ఎనిమిది రూపాయలు) స్వాధీన పరచుకున్న తేది:07-01-2025, స్థిరాస్తి వివరములు: సర్వే నెం.126, హెచ్ నెం.10-55, కొమడవోలు గ్రామం, ఏలూరు, ఎ.పి-534 004 లోని 121 చ.మీ.ల ఆస్తికి హద్దులు: పడమర: గవర్నమెంట్ భూమి, తూర్పు: సంజీవరావు గారి ఇల్లు, దక్షిణం: పంట కాలువ, ఉత్తరం: రోడ్డు.

స్థలం: విజయవాడ
తేది: 03-01-2025

సం/- అధీకృత అధికారి
M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సిద్ధార్థ విద్యార్థుల చేయూత

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరులో శ్రీ సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు, రావులపాలెంలోని శ్రీ సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు కలిసి విజయవాడ స్నేహ అంధుల పాఠశాలకు మానవతా సహాయంగా విరాళాలను అధిక మొత్తంలో సేకరించి స్కూల్ అధినేత కె మల్లారావు చేతుల మీద రూ.6,70,197లు బుధవారం అందజేసి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మల్లారావు మాట్లాడుతూ ఇందులో ఆలమూరు సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు రూ.2,43,531లు, రావులపాలెం సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు రూ.4,26,666లు విరాళాలు సేకరించిన విద్యార్థుల ఔన్నత్యం ఎంతో ఆనందించదగ్గ విషయమని ఆయన కొనియా డారు. విజయవాడలో స్నేహ అంధుల పాఠశాల శాశ్వత భవన నిర్మాణాలకు ఈ విరాళాలను అందివ్వడం ఎంతో గర్వకారణంగా ఆయన పేర్కొన్నారు. ఈ కృషికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులను సిద్ధార్థ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రభాకర రెడ్డి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి జరుపుకోవాలి : సీఐ

విశాలాంధ్ర - కడియం : సంక్రాంతి పండుగను ఎటువంటి అసాంఘిక కార్యకలా పాలకు తావు లేకుండా సంస్కృతి సంప్రదా యబద్ధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కడియం సిఐ అల్లు వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం కడియంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోడిపందాలు, పేకాట, గుండాట వంటి ఆటలు ఆడినా, నిర్వహించినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. సుమారు 75 మందిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు మరియు 80 కోడి కత్తులను స్వాధీనపరచుకున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కడైన కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజలు స్థానిక పోలీసులకు , 112 నెంబర్ కు గాని కాల్ చేసి సమాచారాన్ని అందించి తమకు సహకరించాలని సిఐ వెంకటేశ్వరరావు కోరారు.

యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. బుధవారం ప్రత్తిపాడు హైస్కూల్ గ్రౌండ్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంప్రదాయ క్రీడా పోటీలను ఎమ్మెల్యే సత్య ప్రభ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ఇటువంటి సంక్రాంతి సంప్రదాయ క్రీడ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ క్రీడల పోటీలు నిర్వహించడం ద్వారా యువతకు ఉత్సాహం పెంపొందిస్తాయని శారీరక మానసిక ఉల్లాసం కలిగిస్తాయన్నారు. క్రీడల్లో యువత రాణించి ఉన్నత శిఖరాలు చేరుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రీడా పోటీలను నిర్వహించడంతో యువతకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని సంక్రాంతి సందర్భంగా జూదాలు, కోడి పందాలు ప్రోత్సహిం చకుండా సంక్రాంతి పండుగను సాంప్రదాయంగా జరుపుకోవాలన్నారు. ఎస్ఐ లక్ష్మీకాంతం మాట్లాడుతూ యువత అందరూ గ్రామీణ సంప్రదాయ క్రీడల్లో పాల్గొనాలని పేకాట, గుండాట, కోడిపందాలు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వత్సవాయి సూర్యనారాయణరాజు, కొమ్ముల కన్నబాబు, వెన్నా శివ, బద్ది రామారావు, ఇళ్ల అప్పారావు, చెక్కపల్లి మందేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని మల్లిశాలలో బుధవారం ఐసిడిఎస్ సంక్రాంతి సంబరాలను నిర్వహించింది. స్థానిక సిడిపిఓ ఎమ్ పూర్ణిమ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాలు పొంగించి, భోగి మంట వేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకు ప్రతి పండుగ ప్రాముఖ్యతను వ్యత్యాసాలను వారు గమనిస్తూ అన్ని పండుగలను వాళ్ళకు పరిచయం చేయడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం రంగవల్లుల మధ్య తీర్చి దిద్దిన గొబ్బెమ్మల మధ్య పిల్లలతో కోలాటం ఆడించారు. చిన్నారులకు భోగి పండ్లు వేయించారు. పిల్లలచే భరతమాత, హరిదాసు సంకీర్తనలతో, గోమాతను పూజించి, శ్రీకృష్ణుడు, గోపికలతో నృత్యాలు చేయించి, రైతు ఎద్దుల బండి ప్రాముఖ్యతను తెలియజేస్తూ పిల్లలతో కోడిపందాలు ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం, సర్వసిద్ధి లక్ష్మణ రావు, రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ అమ్మాజీ, పైడిపాల వెంకట సూర్యనారాయణ, ముత్తా రాజబాబు, పైడిపాల వెంకట సత్య నారాయణ, తొగర ఏసు, మహిళా పోలీసులు, స్కూల్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, పిల్లలు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధికి సాంకేతిక సదస్సులు దోహదం

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో 'స్ట్రైడ్స్ 2025'లో భాగంగా ఈనెల 8న సివిల్ విభాగం 'ఎలెవెర్ 2025'కు ప్రొఫెసర్ జి ఏసురత్నం, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్, జెఎన్టీయుకె, ఇసిఇ విభాగం వారి 'ఇగ్జైన్ 2025'కు డా యువి రత్నకుమారి, ప్రొఫెసర్, జెఎన్టీయుకె, సిఎస్ఇ-ఏఐ విభాగం వారి 'ఇ-బిగ్నా 2025'కు డా ఎఎస్ఎన్ చక్రవర్తి, ప్రొఫెసర్ ఆఫ్ సిఎస్ఇ అండ్ డైరెక్టర్ ఆఫ్ ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ జెఎన్టీయుకె వార్లు విచ్చేశారని కళాశాల ఛైర్మన్ డా పి కృష్ణారావు తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా పి కృష్ణారావు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆ ఇంజనీరింగ్ విద్యలో ప్రయోగాత్మక పరిజ్ఞానం విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందిచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా జి నరేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేనేజ్మెంట్ ఎంవి హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్, డైరెక్టర్-అకడమిక్స్ డా కె సత్యనారాయణ, స్ట్రైడ్స్ 2025 కన్వీనర్ డా ఎ రాధాకృష్ణ, డీన్-ఆర్ & డి. డా పి మాచిరాజు, డీన్-కెరీర్ డెవలప్మెంట్ సెల్ డా ఎం రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా వై జయబాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన అన్న ప్రసాద భవన నిర్మాణానికి దాతలు భారీ విరాళం సమర్పించారు. ఆలయ సమీపంలో నిర్మించనున్న వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి రాజమండ్రి వాస్తవ్యులు కోడూరి రంగారావు శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ. 1,00,116లు విరాళంగా అందజేసారు. వీరికి వీరి కుటుంబ సభ్యులకి స్వామివారి వారికి దివ్య ఆశీస్సులు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం నల్లం సూర్య చక్రధరరావు, డిప్యూటీ కమిషనర్, అర్చకులు,

అమ్మవారికి వెండి పళ్ళెం బహుకరణ

విశాలాంధ్ర - నిడదవోలు : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారికి రాజమహేంద్రవరం వాస్తవ్యులు యేరుకొండ సూర్యనారాయణ, కనక దుర్గ దంపతులు 760 గ్రాముల వెండి పళ్ళెం బహుకరించినట్లు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవి శంకర్, ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ, ఆలయ సిబ్బంది సోమరాజు తదితరులు పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలే విగ్రహదాతకు సత్కారం

విశాలాంధ్ర - జగ్గంపేట : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని అందించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మల వెంకట సత్య రంగారావును బుధవారం పలువురు సన్మానించారు. పాఠశాల ఆవరణలో వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించారు. ఈ సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధమ్మ గురువు అరియ నాగసేన బోధి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ హెచ్ఎం బేగం టిఎన్‌యుఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణమోహన్, ఎం ప్రకాష్ కుమార్, బిఎస్ఎన్ మూర్తి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా : ఏవో

విశాలాంధ్ర - సీతానగరం: రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి కె సూర్య రమేష్ అన్నారు. ఈ సందర్భంగా సూర్య రమేష్ విలేకరులతో మాట్లాడుతూ మండలంలో సుమారు 16,000 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పొగాకు, అరటి, కూరగాయలు ఇతర పంటలు సాగు చేయబడుతుంది. ఈ రబి సీజన్లో మార్చి నెల చివరకు సుమారు 4150 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటికే 2800 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. వాటిలో 2,650 మెట్రిక్ టన్నులు రైతులు తీసుకోగా ఇంకా 150 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచామన్నారు. పంటలకు మూడు నుంచి నాలుగు దఫలుగా యూరియా వేయడం జరుగుతుందని ఎప్పుడైతే యూరియా దొరకడం లేదు అని వదంతులు రావడం తో పంటకు ఆ సీజన్‌కి సరిపడా యూరియా ఒకేసారి కొనుగోలు చేయ డంతో కృత్రిమ కొరత ఏర్పడుతుం దన్నారు. ఎవరు యూరియా ఒకేసారి కొనుగోలు చేయవద్దని మరో మూడు నాలుగు రోజుల్లో సుమారు 300 నుంచి 400 మెట్రిక్ టన్నులు మండలానికి వస్తుందని అన్నారు. పంటలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది అని అన్నారు.

విద్యార్థులకు మోడల్ ఎంట్రన్స్ టెస్టు

విశాలాంధ్ర – కరప : కరప మండలం నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు కరప మండలంలో ఐదో తరగతి చదువుతున్న 139 మంది విద్యార్థులకు నవోదయ మోడల్ ఎంట్రన్స్ పరీక్షను ఏర్పాటు చేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారిని కేబి కృష్ణవేణి ఎంఈఓ టు పి సత్యనారాయణ విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎం అనుపమ విచ్చేసి విద్యార్థులు కృషి పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అవరోధం చవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, సీఆర్పీలు, యుటిఎఫ్, పిఆర్టియు, ఎస్టియు, ఏపీ యుఎస్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

సివిల్ ఇంజనీర్లకు మార్గనిర్దేశం

విశాలాంధ్ర – గండేపల్లి : ఆదిత్య యూనివర్సిటీలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్ (ICI) ఆధ్వర్యంలో 'సమకాలీన సివిల్ ఇంజనీరింగ్ : ఎ టెక్నాలజీ–డ్రైవెన్ కెరీర్' అనే అంశంపై అతిథి ఉపన్యాసాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ రంగంలో సరికొత్త సాంకేతిక పురోగతులు, కెరీర్ అవకాశాలపై వర్ధమాన సివిల్ ఇంజనీర్లకు మార్గనిర్దేశం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం అని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐఐటీ జోధ్‌పూర్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ప్రదీప్ కుమార్ దమ్ముల పాల్గొన్నారు. ఈ సదస్సులో డాక్టర్ ప్రదీప్ కుమార్ దమ్ముల సివిల్ ఇంజనీరింగ్ పురోగతి యొక్క సమగ్ర అవలోకనాన్ని అందించారు, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ మరియు జియోటెక్నికల్ ఇంజనీరింగ్ వంటి సాంప్రదాయ డొమైన్‌లతో పాటు స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్థిరమైన నిర్మాణం వంటి సమకాలీన డొమైన్‌లను చర్చించారు. ఈ కార్యక్రమం లో ఆదిత్య యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్. డోలా సంజయ్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి రామమోహన రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ ఆనంద కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

విశాలాంధ్ర – సామర్లకోట : చిన్నపాటి వర్షం వస్తే చాలు సామర్లకోట పట్టణంలో పలు ప్రాంతాలు నీట మునిగిపోతూ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించి 3వసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన నిమ్మకాయల చినరాజప్ప చొరవతో ప్రభుత్వం వద్ద నుంచి రూ. 30 లక్షలు ప్రత్యేక గ్రాంట్‌ను మున్సిపాలిటీకి తీసుకువచ్చారు. ఈ నిధులను మేజర్ డ్రైన్‌లలో పూడిక తీత పనులకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో పట్టణంలో అనేక మేజర్ డ్రైన్‌లలో పూడిక తీత పనులు చేపట్టారు. ముఖ్యంగా ఆర్టీసీ కాంప్లెక్స్, ప్రెసిడెంట్ వీధి ప్రాంతాలు చిన్నపాటి వర్షానికే నీట మునిగిపోతున్నాయి. యూనియన్ బ్యాంక్ పక్కన మేజర్ డ్రైన్‌లో సిల్ట్

పేరుకుపోవడంతో మఠం సెంటర్ వద్ద డ్రైన్ మురుగునీరు వెళ్లకుండా సిల్ట్ అడ్డుగా ఉండటంతో ఎక్స్‌వేటర్‌తో డ్రైన్‌పై ఉన్న రాళ్లను తొలగించి సిల్టు తీసే పనులు చేపట్టారు. గత నాలుగు రోజులుగా ప్రత్యేక ఎక్స్‌వేటర్‌తో సిల్టును తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా పనులను కౌన్సిలర్ బలుసు వాసు మొదటి నుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.

ఎగ్జిబిషన్ స్టాల్స్ పరిశీలన

విశాలాంధ్ర – పిఠాపురం : కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయ కుమార్ పిఠాపురంలో డిప్యూటీ సీఎం జనవరి 10న ప్రారంభించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా పిఠాపురం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించి వ్యవసాయ సిబ్బందికి అనేక సూచనలు యిచ్చినారు. అనంతరం పిఠాపురంలోని డీసీసీ బ్యాంకును సందర్శించి కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణ సదుపాయం కల్పించాలని బ్రాంచ్ మేనేజర్ వారిని కోరారు. 10 వరకు పంట రుణాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రీమియం రైతులు చెల్లించుకొనుటకు అవకాశం వుందని తెలియజేసారు. సున్నావడ్డీ పదకమునకు సంబంధించి సకాలంలో సంవత్సరం లోపు రుణాలు తిరిగి చెల్లించినవారికి, రెన్యువల్ చేసుకొన్న రైతులకు కేంద్ర ప్రభుత్వం 4%, రాష్ట్ర ప్రభుత్వం 3% చొప్పున 7% వడ్డీ తిరిగి రైతుల అకౌంట్‌లలోనే జమచేస్తారని, అర్హులైన రైతుల జాబితాలకు సంబంధిత బ్యాంక్ మేనేజర్లు తమ పోర్టల్లో ఈనెల 20 లోపు అప్లోడ్ చేయవలసినదిగా కోరారు. దుర్గాడ అచ్చారావు అనే కౌలు రైతుకు జిల్లా వ్యవసాయ అధికారి చేతుల మీదుగా రుణ సదుపాయం కల్పించారు.

అధికారుల తీరు దురదృష్టకరం

విశాలాంధ్ర – కొవ్వూరు : కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా పంచాయతీ అధికారులు పనిచేయడం దురదృష్టకరమని చిడిపి గ్రామ సర్పంచ్ మిద్దె గణేశ్వరరావు తెలిపారు. కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో పంచాయతీకి చెందిన చెరువు ప్రాంతానికి ఆనుకొని గ్రామంలోని పెద్దలు సేద తీర్చుకునే, రచ్చబండ,

హిందువులు ఆరాధించే కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం, గౌడ కులస్తుల ఏర్పాటు చేసుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను బుధవారం పంచాయతీ అధికారులు తొలగిస్తున్న క్రమంలో గ్రామస్తులు అడ్డుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మిద్దె గణేశ్వరరావు మాట్లాడుతూ చిడిపి గ్రామంలో పంచాయతీకి చెందిన చెరువును రజకులకు లీజుకు ఇవ్వడం జరిగిందని వారు చెరువు ప్రక్కన ఉన్న విగ్రహాలను తొలగించాలని హైకోర్టును ఆశ్రయించారని హైకోర్టు విగ్రహాలు తొలగించాలని ఆదేశాలు ఇచ్చినట్లుగా పంచాయతీ అధికారులు ప్రవర్తన గ్రామంలో కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందన్నారు. ఏనాటి కాలం నుండో ఉన్నటువంటి కనకదుర్గమ్మ విగ్రహం రచ్చబండ ప్రాంతం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను తొలగిస్తే ఉపేక్షించబోమని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంలో అధికారులు పెద్దలు జోక్యం చేసుకొని గ్రామస్తుల మనోభావాలను కాపాడాలని కోరారు. గ్రామ వార్డు మెంబరు కమన సుబ్బారావు, ఆరికిరేవుల గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాసరావు, గౌడ సంఘం నాయకులు మిద్దె వీర్రాజు, వి తతారావు, ముప్పిడి వెంకటేశ్వరరావు, కట్టా శ్రీనివాసరావు, మిద్దె కృష్ణమూర్తి, కాసాని దుర్గారావు, కాసాని కొండయ్య, మిద్దె పెద్ద గణేష్ తదితర గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు

కొండబాబుకు ఆర్యవైశ్యుల సత్కారం

విశాలాంధ్ర – జగ్గంపేట : రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కొత్త కొండబాబును బుధవారం పలువురు ఆర్యవైశ్యులు సత్కరించారు. ప్రభుత్వం డైరెక్టర్‌గా ప్రకటించిన నాటి నుంచి ఆయనకు శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతూనే ఉంది. దానిలో భాగంగా మల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా అధ్యక్షులు గ్రంధి నాగ సుబ్రహ్మణ్యం, గండేపల్లి మండల ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త శివయ్య తదితరులు కొండబాబును స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండబాబును డైరెక్టర్‌గా నియమించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్య వైశ్యులకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాపగంటి బాబులు, గ్రంధి నాగబాబు, వరద శ్రీనివాస్, కాపగంటి మురళి, గుల్లపూడి సాయి, కొత్త చిన్నారి, బత్తుల నాని, చెక్క గంగరాజు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మునీశ్వరమ్మకి ముద్రగడ సంతాపం

విశాలాంధ్ర – ఆలమూరు : ఆలమూరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్పర్సన్ చల్లా మునీశ్వరమ్మ మృతి పట్ల మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సంతాపం వ్యక్తం చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాతృవియోగంతో ఉన్న మునీశ్వరమ్మ కుమారులు చల్లా ప్రభాకర్ రావు నానాజీ, భూషణంలను ఓదార్చి పరామర్శించారు. కేవీవీ సత్యనారాయణ, జి లక్ష్మణ్ బాబు, జి స్వామి, చల్లా సత్యనారాయణ, పి నాగబాబు, రామానుజునుల శేషగిరిరావు, చల్లా సుధీర్, డిపి రావు, చల్ల వెంకటేశ్వరరావు, కోపనాతి శ్రీనివాస్, ఎలుగుబంట్ల బూరయ్య, భాస్కరరావు, సిరికినేటి పట్టాభి పాల్గొన్నారు.

నేతాజీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర – ఆలమూరు : ఇటీవల కడియంలో ఎన్నారై కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో బైపిసి పదవ తరగతి నందు మండలంలోని చెముడులంక నేతాజీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ తుమ్మా శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. విజేతలుగా ప్రధమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులైన బడుగువానిలంకకు చెందిన సింగవరపు దుర్గా లక్ష్మీ, మడికికి చెందిన దూలం భావనలు వరుసగా నిలవగా ఎంపీసీ నందు బడుగువానిలంకకు చెందిన నేతల అఖిల్ ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. స్కూల్‌లో విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ రెండు మండలాల పరిధిలో 300 మంది 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఆలమూరు, కడియం మండలాలకు చెందిన వివిధ స్కూళ్ల నుంచి విద్యార్థులను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయగా ఈ టాలెంట్ టెస్ట్‌లో వారంతా పాల్గొన్నారన్నారు. విజేతలను మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై కాలేజ్ ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన అమలుపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర – కడియం: సమగ్ర శిక్ష మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలుపై కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులు సామాజిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా మిడ్ డే మీల్ అమలు, బియ్యం, గుడ్లు, చిక్కీలు, రాగిజావా రికార్డ్స్ తనిఖీ చేశారు. ఆర్వో ప్లాంట్, తరగతి గదులు, టాయిలెట్స్ శుభ్రత అంశాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. సామాజిక తనిఖీ డిఆర్పి లు రేపు నాగేశ్వరరావు, కొమ్మర సూర్యప్రకాష్ లు రికార్డులన్నీ పరిశీలించి, ఆర్వో ప్లాంట్‌ను మెరుగుపర చాలని తెలిపారు. శనివారం మెనూ మార్చమని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. తనిఖీలలో భాగంగా మొదటి రోజు రికార్డ్స్, రెండో రోజు పేరెంట్స్ మీటింగ్ మరియు గ్రామంలో చదువుపై ర్యాలీని నిర్వహించారు. పాఠశాలలో వసతులు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ, ఎస్ఎంసి అధ్యక్షురాలు గారపాటి సత్య, ఉపాధ్యాయ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ, బి సువర్ణవేణి, దేవిడ్ వీరబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. దాత మల్లిపూడి సతీష్ మాట్లాడుతూ శ్రీజ ఉన్నత చదువులు ముగించుకుని వీలైనంత త్వరగా

జీవితంలో స్థిరపడాలని తాము చేసే ఈ సహాయం ద్వారా శ్రీజకు మరింత లబ్ధి చేకూరాలని అవసరమైన ఎడల మరింత సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ట్రెజరర్ జోగేంద్ర ప్రసాద్, మానవత పూర్వ అధ్యక్షులు గుబ్బా లక్ష్మణరావు, ముప్పన కృప వరప్రసాద్ రెడ్డి, సభ్యులు కాకర్ల శ్రీరామ్, జుజ్జవరపు ప్రసాద్, జుజ్జవరపు రాజు, కాట్రు బ్రహ్మానందం పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : గిరిబాబు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సూచించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని పార్టీ శ్రేణులు బలంగా పనిచేస్తే తిరిగి సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఎన్నిక వుతారన్నారు. నియోజకవర్గంలో వైసీపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

మహిళపై దాడి..? కేసు నమోదు

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురంలో మహిళపై ముగ్గురు దాడి చేశారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక బంగారమ్మ రావిచెట్టు వీధిలో నివాసముం టున్న కొలాటి పార్వతి ఇంటి వద్ద ఉండగా ఎవరూ లేరని గమనించి ముగ్గురు కలిసి ఒక్కసారిగా దాడి చేశారన్నారు. ఘటనలో పార్వతికి తలపై తీవ్ర గాయం కావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ పంపించారని తెలిపారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామని బంధువులు తెలిపారు. ఘటనపై పట్టణ పోలీసులు విచారణ చేపడతమాన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గౌరవ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వారి కోర్టు, యానాం

సి.ఆర్.,ఎం.పీ.1928/2024

డి.వి.సి. 4/2024

బిట్వీన్

ద్వారంపూడి (యల్లా) పద్మ సంతోషిని ... పిటీషనర్

Vs

ద్వారంపూడి వంశీ ... రెస్పాండెంట్

తండ్రి. సూరిబాబు, డోరు నెంబరు: 2-36, రామాలయం దగ్గర, వెంకటాపురం, రంగంపేట మండలం, పెద్దాపురం, కాకినాడ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము

పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు, రెస్పాండెంటు అయిన శ్రీ ద్వారంపూడి వంశీ అనువారికి, వారి అడ్రసు ప్రకారము నోటీసు జారీచేసినప్పటికీ, సదరు రెస్పాండెంటు శ్రీ ద్వారంపూడి వంశీ గారు, సదరు నోటీసును ఉద్దేశపూర్వకముగా తీసుకొనక, తప్పుడు సంగతులతో తిరిగి వచ్చేలాగున చేస్తున్నారు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు రెస్పాండెంటు శ్రీ ద్వారంపూడి వంశీ గారికి ఈనోటీసు జారీ చేయడమైనది. కావున సదరు రెస్పాండెంటు అయిన శ్రీ ద్వారంపూడి వంశీ అనువారు, పైకోర్టువారి ఎదుట, స్వయముగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ, **దివి.30-01-2025 సంవత్సరము తేదీన, ఉదయము 10-00 గంటలకు,** ఈ పైనెంబరు డి.వి.సి లో హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల శ్రీ కోర్టువారి ఎదుట తెలియపరుచుకోవచ్చును. అట్లు స్పందించని యెడల రెస్పాండెంటు గారికి వ్యతిరేకముగా తీర్మానించబడును అని, ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు

యానాం
06-01-2025

కమిడి విజయకుమార్,
న్యాయవాది, యానాం

పవన్ కల్యాణ్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర - పిఠాపురం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 10న పిఠాపురం పర్యటన సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించిన ఏర్పాటను బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన, కూడ చైర్మన్ తుమ్మల రామస్వామి, జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసు ఇతర ప్రజాప్రతి నిధులు, వివిధ అధికారులతో కలిసి పరిశీలించారు. తొలిత పిఠాపురం మండలం కుమారపురంలోని మినీ గోకులాన్ని పరిశీలించి ప్రజలను నియంత్రించేందుకు అవసరమైన ప్రాంతాల్లో బార్కెట్లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. అనంతరం పిఠాపురం పట్టణం పాత బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేస్తున్న సభా వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ప్రదేశాలను, విఐపీ గ్యాలరీ, సభకు హాజరయ్యే సాధారణ ప్రజలు ప్రవేశించే మార్గం, స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 12,05 మినీ గోకులాల నిర్మాణం చేపట్టడం జరిగిందని. ఈ మినీ గోకులాలకు సంబంధించి రాష్ట్రస్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మండలం, కుమారపురం గ్రామం కృష్ణుడు గుడి వద్ద లబ్ధిదారుడు యాతం

నాగేశ్వరావు నిర్మించుకున్న మీని గొకులంను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పిఠాపురం పట్టణంలోని పాత బస్టాండ్ వద్దనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి స్టాల్స్, వివిధ సాంస్కృతి కార్యక్రమాలను పరిశీలిస్తారన్నారు. స్టాల్స్ పరిశీలనానంతరం ఉప ముఖ్యమంత్రి సభా వేదికను నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసే విధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, జెడ్పీ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, డీపీవో వి రవికుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, పిఠాపురం కమిషనర్ కనకారావుబీ రోడ్డు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - యానాం : యానాం చేరుకున్న పుదుచ్చేరి గవర్నర్ కే కైలాసనాధన్‌కు ప్రభుత్వ అతిథి గృహం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ఆయనకి ఘన స్వాగతం పలికిన ప్రాంతీయ పరిపాల నాధికారి మునుస్వామి, స్థానిక శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాసరావు, యానాం ఉన్నత అధికారులు, పరిపాలన యాత్రగం బుధవారం సాయంత్రం రాజమండ్రి చేరుకున్న గవర్నర్‌ను నేరుగా కలిసి అక్కడనుండి రోడ్డు మార్గాన ఆయన వెంట వచ్చిన పుదుచ్చేరి ప్రభుత్వ దిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు వున్నారు.

వివిధ శాఖల అధికారులతో సమీక్ష

యానాం పరిపాలనాధికారి కార్యాలయంలో పుదుచ్చేరి

లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాధన్ వివిధ శాఖల అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి హాజరైన పర్యాటక, మత్స్య శాఖ మంత్రి లక్ష్మీనారాయణ, పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - రాజోలు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల కల్చరల్ కో-ఆర్డినేటర్ శైలజ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. ముగ్గులు వేసి, పిండి వంటలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదా యాలను ఎప్పటికీ మరువరాదన్నారు. భారతదేశం అన్ని దేశాల సంప్రదాయాలకు మూలమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మనాథం, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ నల్లి రాజు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

రాజ్ ట్రస్టు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర -భీమవరం: పేద మహిళల అభ్యున్నతికి, సాధికారతకు రాజ్ ట్రస్టు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్, ఐఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు అన్నారు. రాజ్ ట్రస్టు సౌజన్యంతో చినరంగనిపాలెంలో 40మంది పేద మహిళలకు కుట్టు మిషన్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కుట్టు మిషన్లు ఆసరాగా నిలుస్తాయని, గత పదేళ్లకు పైగా లక్షలాది రూపాయలతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రాజ్ ట్రస్టును అభినందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి న్యూటన్, గిద్దా శ్రీనివాస్ నాయుడు, తోరం రాజశేఖర్, పి.ఆనంద్ బాబు, ఎస్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర - కరప : కరప జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో బుధవారం కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో సాంప్రదాయ గ్రామీణ వాలీబాల్ క్రీడలను ప్రారంభించుట జరిగింది. ఈ సందర్భంగా చైతన్య కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నడకుదురు గురజనాపల్లి టీంలకు ఫైనల్ పోటీ జరగగా నడకుదురు టీం విజయం సాధించింది. ఎస్సై టి సునీత విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఏఎస్ఐ సూరిబాబు, కానిస్టేబుల్ లోవరాజు, రైటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా పథకం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- ముసునూరు: రైతులందరూ తాము వేసిన పంటకు తగిన ప్రీమియం కట్టి 'పంటల బీమా పథకాన్ని' సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ బాషా పేర్కొన్నారు. మండలంలోని వేలుపుచర్ల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పంట వేసిన రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఈక్రాప్ నమోదు చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఆపత్కాలంలో రైతులు పంటల బీమా పొందాలంటే ముందుగా రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి పంట ధ్రువీకరణ పత్రం పొందిన తరువాతనే తగిన ప్రీమియం చెల్లించి బీమా సౌకర్యం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.విద్యాసాగర్, మండల వ్యవసాయ అధికారి కె సిహెచ్ సూరిబాబు, వ్యవసాయ శాఖ సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజా ప్రతినిధులు రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే బాలరాజు జన్మదిన వేడుక

విశాలాంధ్ర , జీలుగుమిల్లి : పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే చిరి బాలరాజు జన్మదిన వేడుకలు బుధవారం బర్రింకలపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయిలో క్రీడా సంబరాలు నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్ ,షటిల్, విలువిద్య ,ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ, బహుమతులు అందజేశారు. నియోజకవర్గం లోని నాయకులు, అధికారులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్, ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జీలుగుమిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, ఏడు మండలాల కూటమి నాయకులు ఉన్నారు.

తరలిన నేతలు

విశాలాంధ్ర-టి.నరసాపురం: పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులో ఆయన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండలం నుండి జనసేన, టిడిపి, బీజేపీ కూటమి నేతలు బుధవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. రాజుపోతేపల్లి నుండి మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు, జనసేన మండల కన్వీనర్ అడపా నాగరాజు జనసేన నాయకులతో ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు, ఆటోలో భారీ ర్యాలీగా బయ లుదేరి పుట్టినరోజు వేడుకలకు ప్రదర్శనగా వెళ్లి బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. జయవరపు శ్రీరా మూర్తి, బొంతు సత్యనారాయణ, పిన్నమనేని మధు, ఘంటా సతీష్, బండి శ్రీనివాసరావు, లింగారెడ్డి శ్రీనివాసరావు, నాళం కాశీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా ఉత్సవాలు ముగింపు

విశాలాంధ్ర - యానాం : పుదుచ్చేరి యానాంలో మూడు రోజులుగా జీఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ప్రారంభమైన 21వ యానాం ప్రజా ఉత్సవాలు, 23వ యానాం ఫల పుష్ప ప్రదర్శన ముగింపు వేడుకలకు పుదుచ్చేరి గవర్నర్ కె కైలాసనాదన్ హాజరయ్యారు. బుధవారం సాయంత్రం ముగింపు వేడుకలలో ముందుగా ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి స్వాగత ఉపన్యాసం చేయగా, అనంతరం స్థానిక శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ యానం అభివృద్ధి పనులపై గవర్నర్‌కు పూర్తి వివరాలతో వివరించినట్లు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్యాటక శాఖ మంత్రివర్యులు కె లక్ష్మీనారాయణన్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, పుదుచ్చేరి సెక్రటరీ ఎల్జి ఎ నెడెంజయన్, మరియు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్ వసంత కుమార్‌లు పాల్గొన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ఢిల్లీ ప్రతినిధి మల్లాడి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు రెట్టింపు స్థాయిలో చేయడానికి నా వంతు కృషి చేస్తానని, అదేవిధంగా ప్రతి పేదవాడు సంక్రాంతి ముందే ఆనందోత్సాహాలతో ఉండే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కొనియాడారు. అదే విధంగా అనేక అభివృద్ధి పనులకు ఎల్జీ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. అనంతరం అనేక సాంస్కృతిక కళా నైపుణ్యాలతో యానం , పరిసర ప్రాంత ప్రజలను కనువిందు చేశాయి. ఈటీవీ జబర్దస్త్ కళాకారుడు శాంత కుమార్ మిమిక్రీ ప్రోగ్రాం, ఇండియా గాట్ టాలెంట్ విన్నర్స్ పాపల్ అండ్ ఆంత్రా డాన్స్, ముంబై కళాకారులచే అక్రోబాటి ప్రదర్శన, ప్రముఖ సినీ నేపథ్య గాయకులచే సినీ ఆర్కెస్ట్రా, బెంగళూరు కళాకారులచే లైటింగ్ మానియా లేజర్ బీమ్ షో, ఫైర్ క్రాకర్ షోలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలను కనువిందు చేసినందుకు విచ్చేసిన జన సందోహంతో బాలయోగి క్రీడా మైదానం కిక్కిరిసిపోయింది. ఒకపక్క సాంస్కృతిక కార్యక్రమాలు మరో ప్రక్క ఫ్లవర్ షో ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలను అలుపెరగని కృషితో ముందుగా ప్రణాళిక ప్రకారం వంటి తాటిపై నడిపించిన యానాం ప్రజల మనిషి పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు. మూడు రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసింది.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కడియం : ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, అధికారులకు చేరవేస్తూ, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్న పత్రిక 'విశాలాంధ్ర' అని కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కడియం పోలీస్‌స్టేషన్ ఆవరణలో, బుధవారం విశాలాంధ్ర క్యాలెం డర్‌ను సీఐ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవాలను వెలికితీసి 'అక్షరాక్షరం అభ్యుదయం' నినాదంతో ప్రజల అభ్యుదయం కొరకు పాటుపడే పత్రిక విశాలాంధ్ర అని కొనియాడారు. సుదీర్ఘమైన చరిత్ర కలిగిన విశాలాంధ్ర దినపత్రికకు సంబంధించిన క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్క రించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విలువలతో కూడిన జర్నలిజం ఈ పత్రిక సిద్ధాంతమ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దుర్గాప్రసాద్, మహిళా ఎస్ఐ ధనలక్ష్మి ప్రసన్న, కడియం మండల విశాలాంధ్ర రిపోర్టర్ పళ్ళ వెంకటగిరి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సిసిఎల్ఏ సమీక్షా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ కె. వెట్రిసెల్వి

అర్జీలు త్వరగా పరిష్కరించాలి : జయలక్ష్మి

విశాలాంధ్ర-ఏలూరు: రెవెన్యూ సదస్సులో నమోదైన అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి సిసిఎల్ ఎ జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలూరు జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హాజరయ్యారు. సిసి ఎల్ఏ జి.జయలక్ష్మి మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములను పునఃపరిశీలన చేయాలన్నారు. నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పరిశీలించాలన్నారు. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న భూమి సమస్యలన్నీ పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పరిష్కారంలో అధికారులు ఎటువంటి అశ్రద్ధ ప్రదర్శించరాదని ప్రత్యేకంగా తహసీల్దార్లు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీ సర్వేలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. నమోదైన అర్జీలు గడువులోగా పరిష్కరించాలన్నారు.

జలశక్తి పురోగతి అమోఘం

విశాలాంధ్ర -భీమవరం: పశ్చిమగోదావరి జిల్లాలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన జల సంరక్షణ ప్రాజెక్ట్ పనుల పురోగతి సంతృప్తికరంగా ఉందని జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి, అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. జెఎస్ సెంట్రల్ టీం జిల్లాలో మూడు రోజుల పర్యటన అనంతరం బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్, సైంటిస్ట్ మౌనిక సింగ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డా.జితేంద్ర సింగ్ మాట్లాడుతూ జనవరి 6 నుంచి 8 వరకు జిల్లాలోని ఆకివీడు మండలం చిన్న కాపవరం, పెద్ద కాపవరం, పెనుమంట్ర మండలం పొలమూరు, ఆచంట మండలం భీమలాపురం, నరసాపురం మండలం నరసాపురం, మొగల్తూరు మండలం మొగల్తూరులలో పర్యటించి జల శక్తి అభియాన్ పథకంలో భాగంగా చేపట్టిన అమరిట్ సరోవర్ పనులను, మొక్కలు నాటడం, హార్టికల్చర్ లో భాగంగా మామిడి, మునగ, తైవాన్ జామ పంటల సాగు, ఆర్డబ్ల్యూఎస్ తాగునీటి పథకాలు, ఎన్ ఆర్ జి ఎస్ పనులు, తదితర వివిధ జల సంరక్షణ పనులను పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లాలో జల శక్తి అభియాన్ పనుల అమలు పర్యవేక్షణకు ఏర్పాటుచేసిన జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలు బాగా పనిచేస్తున్నాయని, వాటితో పాటు జెఎస్ జిల్లా నోడల్ అధికారి డా.కెసిహెచ్ అప్పారావు పర్యవేక్షణ బాగుందని తెలిపారు. జల శక్తి అభియాన్ పథకం చిన్న, సన్న కారు రైతులకు, పేద ప్రజలకు బాగా ఉపయోగంగా ఉంటుందన్నారు. భూగర్భ జలాల పరిరక్షణతో పాటు, మంచినీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంలో జెఎస్ఏ సైంటిస్ట్ మౌనిక, జె ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారులు మరియు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు ఉన్నారు.

పవన్ కల్యాణ్ పర్యటన ఏర్పాట్లు ఎంపీ పరిశీలన

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల 10న పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ముందుగా ఆయన పవన్ కళ్యాణ్ పర్యటన రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పిఠాపురం పట్టణంలో ఓల్డ్ బస్టాండ్ మున్సిపల్ హైస్కూల్లో పవన్ కళ్యాణ్ పాల్గొనే బహిరంగ సభ ప్రదేశాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. పిఠాపురం మండలం కుమారపురం, పిఠాపురం పట్టణంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొనే కార్యక్రమాల్లో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.